# వివాహ పొంతన

**"జ్యోతిష్యరత్న" డా. వేణుగోపాల్ రావు వీరమనేని**

సమాజము లో వివాహ వ్యవస్థకు ఎంతో విలువ మరియు ప్రాధాన్యత ఉంది. వివిధ మతాచారాల, కుల సాంప్రదాయాల పై అధారపడి వివాహం జరిగే పద్దతి లో తేడాలుండవచ్చు గాని ఆశయం మాత్రం వివాహం చేసుకున్న యువతీ యువకులు అన్యోన్యత తో అభిప్రాయ  భేదాలు లేకుండ సంసారం/సుఖ జీవనం చేస్తూ వారికి నిర్దేశించిన బాధ్యతలు నిర్వహించడమే వివాహ లక్ష్యం.

వివాహ సంబంధాలు చూడునప్పుడు వారి విద్య, సంపాదన మరియు కుటుంబ వివరాలె కాకుండ, వివాహం తదుపరి వారి మద్య పొంతన, సఖ్యత, ఆకర్షణ, సర్దుబాటు తనం లాంటివి ఎలా ఉంటుందని గూడ ఆలోంచిచవలసిన అవసరము వుంది. ఆధ్యాత్మిక శాస్త్రాలను అనుసరించి వివాహం అనేది ఒక సంస్కారం ఇది అన్నింటిని మించిన సంస్కారం.

జ్యోతిష్య శాస్త్రం లోని వివాహ ప్రకరణం వివాహ పొంతనను సవివరంగ వివరిస్తుంది. (ఈ వ్యాసం లో జ్యోతిష్యం పై అవగాహన లేకున్నను అర్దమయ్యే రీతిలో వివరింప దలచినాను).

వివాహం జరుపుటకు ముందు వదూ వరుల జాతక చక్రాలను పరిశీలించి జన్మ నక్షత్రాల ఆదారంగపొంతనను గణిస్తారు. నక్షత్రాలను తీసుకోవడానికి గల కారణం, జనన సమయం లో చంద్రుడు ఉన్న నక్షత్రాన్ని జన్మ నక్షత్రంగా పరిగణిస్తారు. శాస్త్ర రీత్యా చంద్రుడు మనఃకారకుడు, వివాహం, సుఖజీవనం అనేది ఇరువురి మనస్సు పై అదారపడి వుంటుంది కావున మనఃకారకుడైన చంద్రుడున్న నక్షత్రం ఆదారంగ పొంతనను గణిస్తారు. జన్మ నక్షత్రం తెలియని వారు మాత్రం వారి నామ నక్షత్రం ఆదారంగా గణిస్తారు.

నక్షత్రాలపై ఆధారపడి వచ్చే ఫలితాల ఆదారంగ ఎనిమిది కూటములుగ విభజించి వాటివలన వచ్చు గుణాల సంఖ్య ను పరిగణన లోకి తీసుకొని వివాహ పోంతనను చూచుదురు. ఆ కూటము లు ఏమనగా: కూటం (గుణం, లక్షణం) వర్ణ కూటమి (1,అహం ను సూచిస్తుంది), వశ్య కూటమి (2, ఆకర్షణ, ఆప్యాయత), తార కూటమి (3, ఆరోగ్యం, ప్రవర్తన), యోని కూటమి (4, శారీరక, మానసిక తృప్తి), గ్రహ మైత్రి కూటమి (5, పరస్పర గౌరవం, సర్దుబాటు), గణ కూటమి (6, కోపతాపాలను, అన్యోన్యతను సూచిస్తుంది ), రాశి కూటమి (7, కుటుంభ విజయం), నాడి కూటమి (8, ఆరోగ్యం, ఆనందకరమైన జీవితం). వధూవరు ల ఇరువురి జన్మ నక్షత్రం అదారంగ గణించినప్పుడు 18 గుణం ల కంటె అదికంగ వచ్చినపుడె వివాహం చేయడం మంచిది. 18 గుణము ల కన్న తకువగ వున్నప్పుడు గూడ జాతక చక్రం ను పరీశీలించి (4, 7, మరియు 8 వ స్తానం ల ఆదారంగ) వివాహం చేయవచ్చు.

జ్యోతిష్యం పై అవగాహన లేకున్నను పై గణాలలో యోని, గణ మరియు నాడి కూటముల గురించి అవగాహన వున్నవారు మనలో చాలమంది ఉన్నారు, ఈ మూడె అతి ప్రాముఖ్యమైనవి గా భావించి వివరింపదలిచాను. యోని కూటమి అనగ నక్షత్రాలకు జంతువుల తో గల సంభందం ను (పోంతన రిత్యా) తెలియచేయును. శత్రు జంతువులకు సంబందించిన నక్షత్రం గల వారి మద్యన వివాహ పోంతన తక్కువ. మహ- వైరం గల యోనులు, కుక్కలు - లేళు, పాము-ముంగీస, సింహ-ం-ఏనుగు, గుర్రం-దున్నపోతు, ఆవు-పులి, పిల్లి-ఎలుక.

గణ కూటమి ని పరిశీలించినట్లయ్యితె, 27 నక్షత్రాలు మూడు గణాలు గ విబజింప వచ్చు, అవి దేవ, మనుష్య మరియు రాక్షస. అనూరాధ, పునర్వసు, మృగశిర, శ్రవణం, రేవతి, స్వాతి, అశ్వని, హస్త, పుష్యమి నక్షత్రాలు దేవగణం నకు చెందినవి, పుబ్బ, ఉత్తర, పూర్వాషాడ, ఉత్తర ఆషాడ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రోహిణి, భరణి, ఆరుద్ర నక్షత్రాలు మనుష్య గణం నకు చెందినవి, మఘ, అశ్లేష, ధనిష్ట, జ్యేష్ట, మూల, శతభిషం, కృత్తిక, చిత్త, విశాఖ నక్షత్రాలు రాక్షస గణం నకు చెందినవి. ఇరువురివి ఏక గణాలయిన అనుకూలం, దేవ గణం-మనుష్య గణం మద్యమం, రాక్షస-మనుష్య గణాలు మంచివి గావు. నాడి కూటమి ను పరిశీలించినట్లయితె, 27 నక్షత్రాల ను వరుసగ మూడు వరుసలలో వుంచినట్లయితె అవి వచ్చు వరుసల ఆదారంగ ఆది నడి, మద్య నాడి మరియు అంత్య నాడి విబజింప వచ్చు. వదూవరులకు ఒకే నాడి లోని నక్షత్రాలు వున్నప్పుడు వివాహం నకు మంచిది గాదు.

క్రింధ వివరించిన పట్టిక లో వదువు నక్షత్రం తో వరుని పోల్చి వివరించడం జరిగింది. పొంతనలో 28 గణం ల కంటె అదికంగ వచ్చిన వాటిని శ్రేష్టమైన నక్షత్రం గాను, 15 గణము ల కంటె తక్కువ వచ్చిన వాటిని అనుకూలం గాని (ప్రతి కూల) నక్షత్రాలు గా తీసుకొని వివరించడం జరిగింది. మధ్యస్త ఫలితాలనిచ్చే నక్షత్రాలను ఇక్కడ వివరించడం లేదు.

18 గణాలకంటె పైగ వచ్చిన చో మంచిది, కొన్ని సందర్భాలలొ 18 కన్న తక్కువ గ వచ్చినను భార్యాభర్తలు అన్యోన్యంగ ఉన్న సందర్భాలున్నాయి. కొన్ని సంధర్భాలలొ 18 కన్న ఎక్కువ గ వచ్చినను భార్యాభర్తలు అన్యోన్యంగ ఉండాలనె నిబంధన ఏమిలేదు. గణాలు కలువక పోయినను జాతక చక్రం ను పరిశీలించి వివాహం జరిపించవచ్చు.

ముఖ్యంగ రాక్షస గణానికి చెందిన నక్షత్రాల లో జన్మించి న వారి ఇరువురి జాతక చక్రాలను పరిశీలించి వివాహానికి నిర్ణయం తీసుకోవచ్చు.

| వధువు నక్షత్రం | శ్రేష్ఠమైన వరుని నక్షత్రం | ప్రతికూలమైన వరుని నక్షత్రం |
|---|---|---|
| అశ్విని | అశ్విని, భరణి, కృత్తిక-1, అశ్లేష | ఉత్తర, హస్త, చిత్త, జ్యేష్ఠ, మూల, శతభిషం,పూ.భాద్ర |
| భరణి | అశ్విని, భరణి, కృత్తిక-1, పునర్వసు-4, స్వాతి, ఉ. ఆషాడ-2,3,4. | మృగశిర-1,2, చిత్త, ధనిష్ట-1,2. |
| కృత్తిక-1 | భరణి, కృత్తిక-1, చిత్త-3,4, శతభిషం. | రోహిణి, మృగశిర-1,2, మఘ, హస్త, ఉత్తర-1,2,3, స్వాతి, విశాఖ, ఉ.ఆషాడ, శ్రవణం, రేవతి. |
| కృత్తిక-2,3,4 | కృత్తిక-2,3,4, జ్యేష్ట, | స్వాతి, విశాఖ, ఉ.ఆషాడ, శ్రవణం, రేవతి. |
| రోహిణి | రోహిణి, మృగశిర-1,2, అనూరాద, పూర్వాభాద్ర-1,2,3. | కృత్తిక-1, అశ్లేష, మఘ, స్వాతి, విశాఖ, మూల, ఉ.ఆషాడ. |
| మృగశిర-1,2 | రోహిణి, మృగశిర-1,2, పూర్వాభాద్ర | భరణి, చిత్త, మూల, పూర్వాషాడ, ధనిష్ట-1,2. |
| మృగశిర-3,4. | మృగశిర-3,4, ఆరుద్ర, పునర్వసు-1,2,3, హస్త, ఉత్తర. | పుష్యమి, అశ్లేష, చిత్త-3,4, విశాఖ-4, అనూరాద. జ్యేష్ట, ధనిష్ట 1,2. |
| ఆరుద్ర | మృగశిర-3,4, ఆరుద్ర, పుబ్బ. | పునర్వసు-4, అశ్లేష, విశాఖ-4, జ్యేష్ట, శతభిషం, పూర్వాభాద్ర-1,2,3. |
| పునర్వసు-1,2,3 | మృగశిర-3,4, పునర్వసు-1,2,3. | పునర్వసు-4, జ్యేష్ట, మూల, శతభిషం, పూ.భాద్ర-1,2,3. |
| పునర్వసు-4 | భరణి, పునర్వసు-4, పుష్యమి, అశ్లేష. | ఆరుద్ర, పునర్వసు-1,2,3, ఉత్తర, జ్యేష్ట, మూల ధనిష్ట-1,2, శతభిషం, పూర్వాభాద్ర-1,2,3. |
| పుష్యమి | అశ్విని, పునర్వసు-4, పుష్యమి, అశ్లేష | మృగశిర-3,4, పుబ్బ, చిత్త, పూర్వాషాడ, ధనిష్ట |
| అశ్లేష | పునర్వసు-4, పుష్యమి, అశ్లేష | రోహిణి, మృగశిర-3,4, ఆరుద్ర, పునర్వసు, స్వాతి, విశాఖ, ఉ.ఆషాడ, శ్రవణం, రేవతి. |
| మఘ | మఘ, పుబ్బ, జ్యేష్ట | కృత్తిక, రోహిణి, ఉత్తర-2,3,4, హస్త, స్వాతి, ఉ. ఆషాడ, శ్రవణం, రేవతి. |
| పుబ్బ | మఘ, పుబ్బ, ఉత్తర-1. | మృగశిర-1,2, చిత్త ధనిష్ట |
| ఉత్తర-1 | పుబ్బ, ఉత్తర-1, అనూరాద | చిత్త, మూల, ధనిష్ట-1,2, శతభిషం, పూ.భాద్ర-4 |
| ఉత్తర-2,3,4 | మృగశిర-3,4, పుష్యమి, ఉత్తర-2,3,4. పూర్వాషాడ, ఉ. ఆషాడ-1, ఉ. భాద్ర | అశ్విని, జ్యేష్ట, మూల, ధనిష్ట, శతభిషం పూ.భాద్ర-1,2,3 |
| హస్త | మృగశిర-3,4, పుష్యమి, హస్త, చిత్త-1,2 | అశ్విని, జ్యేష్ట, మూల. శతభిషం. పూ.భాద్ర-1,2,3 |
| చిత్త-1,2 | హస్త, చిత్త-1,2, విశాఖ-4 | అశ్విని, భరణి, మృగశిర-1,2, పుష్యమి, పుబ్బ, ఉత్తర-1, అనూరాద, పూర్వాషాడ, ఉ.భాద్ర |
| చిత్త-3,4 | కృత్తిక-1, చిత్త-3,4, విశాఖ | భరణి, మృగశిర, పుష్యమి, పుబ్బ, అనూరాద, పూర్వాషాడ, ఉ.భాద్ర, రేవతి |

| | | |
|---|---|---|
| స్వాతి | భరణి, పునర్వసు, చిత్త-3,4, స్వాతి | కృత్తిక, రోహిణి, అశ్లేష, మఘ, విశాఖ-4, రేవతి |
| విశాఖ-1,2,3 | చిత్త, విశాఖ-1,2,3, మూల, ధనిష్ట | కృత్తిక-2,3,4, రోహిణి, ఉ. ఆషాడ-1, పూ.భాద్ర, ఉ.భాద్ర, రేవతి |
| విశాఖ-4 | అనూరాద, జ్యేష్ట, మూల | కృత్తిక-1, రోహిణి, మృగశిర-3,4, ఆరుద్ర, పునర్వసు, అశ్లేష, స్వాతి, ఉ. ఆషాడ, శ్రవణం, రేవతి |
| అనూరాద | ఉత్తర, విశాఖ-4, అనూరాద, జ్యేష్ట | భరణి, మృగశిర-3,4, ఆరుద్ర, చిత్త, ధనిష్ట. |
| జ్యేష్ట | కృత్తిక, మఘ, విశాఖ-4, అనూరాద, జ్యేష్ట. | అశ్వని, మృగశిర-3,4; ఆరుద్ర, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతి, మూల, పూ.భాద్ర. |
| మూల | మూల, పూర్వాషాడ, చిత్త, విశాఖ, ధనిష్ట | అశ్వని, రోహిణి, మృగశిర-1,2, ఆరుద్ర, పునర్వసు ఉత్తర హస్త ఉ. ఆషాడ 2,3,4 శ్రవణం పూ.భాద్ర |
| పూర్వాషాడ | అశ్వని, మూల, పూర్వాషాడ, ఉ. ఆషాడ-1, పూ. భాద్ర, రేవతి. | కృత్తిక-2,3,4, మృగశిర-1,2, పుష్యమి, చిత్త, ధనిష్ట |
| ఉ. ఆషాడ-1 | పూర్వాషాడ, ఉ. ఆషాడ-1, పూ.భాద్ర, ఉ.భాద్ర | కృత్తిక, రోహిణి, అశ్లేష, మఘ, విశాఖ, శ్రవణం |
| ఉ. ఆషాడ-2,3,4 | అశ్వని, భరణి, పుష్యమి, ఉ. ఆషాడ-2,3,4 పూ. భాద్ర-4, ఉ.భాద్ర | కృత్తిక అశ్లేష, మఘ,విశాఖ, మూల |
| శ్రవణం | అశ్వని, శ్రవణం, ధనిష్ట-1,2, పూ.భాద్ర-4, ఉ.భాద్ర. | కృత్తిక, అశ్లేష, మఘ, విశాఖ. |
| ధనిష్ట-1,2 | అశ్లేష, విశాఖ, శ్రవణం, ధనిష్ట-1,2 | భరణి, మృగశిర, పుష్యమి, మఘ, పుబ్బ, పూర్వాషాడ |
| ధనిష్ట-3,4 | కృత్తిక, మూల, ధనిష్ట-3,4, శతభిషం పూ.భాద్ర-,2,3 | భరణి, మృగశిర, పుష్యమి, పుబ్బ, ఉ.భాద్ర, రేవతి |
| శతభిషం | కృత్తిక, ధనిష్ట, శతభిషం | అశ్వని, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, పూ. భాద్ర-4. |
| పూ. భాద్ర-1,2,3 | పూర్వాషాడ, ఉ. ఆషాడ, ధనిష్ట-3,4 పూ.భాద్ర-1,2,3 | ఆరుద్ర, పునర్వసు, అశ్లేష, ఉత్తర, హస్త, జ్యేష్ట, మూల |
| పూ. భాద్ర-4 | ఉ. ఆషాడ, శ్రవణం, పూ.భాద్ర-4, ఉ.భాద్ర, రేవతి. | అశ్వని, ఉత్తర-1,2,3, జ్యేష్ట, శతభిషం |
| ఉ. భాద్ర | ఉత్తర, ఉ. ఆషాడ, శ్రవణం, పూ.భాద్ర-4, ఉ.భాద్ర, రేవతి. | చిత్త, విశాఖ, ధనిష్ట |
| రేవతి | మూల, పూర్వాషాడ, పూ.భాద్ర-4, ఉ.భాద్ర, రేవతి | కృత్తిక, పుష్యమి, అశ్లేష, చిత-3,4, స్వాతి, విశాఖ, ధనిష- 3,4 |